నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
06.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

### తొలి గే ప్రధాని

ఫ్రాన్స్ నూతన ప్రధానిగా 34 ఏండ్ల గాబ్రియెల్ అటల్ జనవరి 8న నియమితులయ్యారు. ఈ పదవి చేపట్టిన అత్యంత పిన్న వయస్కుడు, తొలి గే వ్యక్తిగా అటల్ నిలిచారు. పింఛన్, వలస నిబంధనలను కఠినం చేసే ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మాక్రాన్ సర్కార్ సంస్కరణలను వ్యతిరేకిస్తూ దేశ ప్రధాని పదవికి ఎలిజబెత్ బోర్న్ రాజీనామా చేశారు. దీంతో మాక్రాన్ విద్యాశాఖ మంత్రిగా ఉన్న అటల్‌ను కొత్త ప్రధానిగా నియమించారు.

nipuna
Every Wednesday Free Supplement
14 ఫిబ్రవరి 2024
పేజీలు 8

# పదోతరగతితో ఇస్రోలో కొలువులు

**ఇస్రో .. దేశంలో అంతరిక్షానికి సంబంధించిన పేరుగాంచిన సంస్థ. దీనిలో ఉద్యోగం చేయడం అంటే దేశ సేవ చేయడం వంటిదే. అంతేకాదు చక్కటి జీతభత్యాలు, భద్రమైన కొలువులు, పదోన్నతులకు అవకాశాలు. ప్రస్తుతం పదో తరగతి, ఇంటర్, ఐటీఐతో ఉద్యోగాలకు నోటిఫికేషన్ వెలువడింది. ఆ వివరాలు సంక్షిప్తంగా....**

- బెంగళూరులోని ఇస్రోకు చెందిన యూఆర్ రావు శాటిలైట్ సెంటర్ అండ్ ఇస్రో టెలీమెట్రీ ట్రాకింగ్ అండ్ కమాండ్ నెట్‌వర్క్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- మొత్తం ఖాళీలు: 224
- పోస్టుల వారీగా ఖాళీలు: సైంటిస్ట్/ఇంజినీర్-5, టెక్నికల్ అసిస్టెంట్-55, సైంటిఫిక్ అసిస్టెంట్-6, లైబ్రరీ అసిస్టెంట్-1, టెక్నీషియన్ బీ/డ్రాఫ్ట్స్‌మ్యాన్- 142, ఫైర్‌మ్యాన్-3, కుక్-4, లైట్ వెహికల్ డ్రైవర్-6, హెవీ వెహికల్ డ్రైవర్-2 తదితరాలు

**అర్హతలు- ఎంపిక విధానం:**

సైంటిస్ట్/ఇంజినీర్

- **విభాగాలు:** మెకట్రానిక్స్, మెటీరియల్ సైన్స్, మ్యాథ్స్, ఫిజిక్స్
- **అర్హతలు:** సంబంధిత విభాగంలో కనీసం 60 శాతం మార్కులు లేదా తత్సమాన గ్రేడింగ్‌తో ఉత్తీర్ణత.
- **ఎంపిక:** రాతపరీక్ష/కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
- **టెక్నీషియన్ బీ పోస్టులు - విభాగాలు:** ఎలక్ట్రానిక్స్ మెకానిక్, టెక్నీషియన్ పవర్, ఎలక్ట్రికల్, ఫొటోగ్రఫీ/ డిజిటల్ ఫొటోగ్రఫీ, ఫిట్టర్, ప్లంబర్, రిఫ్రిజిరేటర్ అండ్ ఏసీ, టర్నర్, కార్పెంటర్, మోటార్ మెకానిక్, మెషినిస్ట్, వెల్డర్
- **అర్హతలు:** పదోతరగతితోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ ఉత్తీర్ణత
- **ఎంపిక:** రాతపరీక్ష/ సీబీటీ, స్కిల్ టెస్ట్

డ్రాఫ్ట్స్‌మ్యాన్ బీ

- **విభాగాలు:** మెకానికల్, సివిల్
- **అర్హతలు:** పదోతరగతి+సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ
- **ఎంపిక:** రాతపరీక్ష/సీబీటీ, స్కిల్ టెస్ట్
- టెక్నికల్ అసిస్టెంట్
- **విభాగాలు:** ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్, సివిల్, మెకానికల్
- **అర్హతలు:** సంబంధిత బ్రాంచీలో ప్రథమశ్రేణిలో ఇంజినీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణత
- **ఎంపిక:** రాతపరీక్ష/సీబీటీ, స్కిల్ టెస్ట్

**సైంటిఫిక్ అసిస్టెంట్**

- **విభాగాలు:** కెమిస్ట్రీ, ఫిజిక్స్, యానిమేషన్ అండ్ మల్టీమీడియా, మ్యాథ్స్
- **అర్హతలు:** సంబంధిత బ్రాంచీలో ప్రథమశ్రేణిలో డిగ్రీ ఉత్తీర్ణత, స్కిల్ టెస్ట్

**నోట్:** మిగిలిన పోస్టులకు అర్హతలను వెబ్‌సైట్‌లో చూడవచ్చు

**నోట్:** వేర్వేరు పోస్టులకు వేర్వేరు వయస్సులు ఉన్నాయి. వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

**ముఖ్య తేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో

**చివరితేదీ:** మార్చి 1

**వెబ్‌సైట్:** https://www.isro. gov.in/ URSC-ISTRAC




## ఐఐఎస్సీలో పీజీ కోర్సులు

**బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ)లో 2024-25 విద్యాసంవత్సరానికి గాను పీజీ, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.**

- **ప్రోగ్రామ్స్:** పీజీ, పీహెచ్‌డీ విభాగాలు: పీహెచ్‌డీ ఇన్ సైన్స్ ఫ్యాకల్టీ - ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్, బయోకెమిస్ట్రీ, ఎకలాజికల్ సైన్సెస్, హై ఎనర్జీ ఫిజిక్స్, ఇనార్గానిక్ అండ్ ఫిజికల్ కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్, మైక్రోబయాలజీ అండ్ సెల్ బయాలజీ, ఫిజిక్స్ తదితరాలు
- ఎంటెక్ (రీసెర్చ్) అండ్ పీహెచ్‌డీ ఇన్ ఇంజినీరింగ్ ఫ్యాకల్టీ - ఏరో స్పేస్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్, ఈసీఈ,



ఈఈ, మేనేజ్‌మెంట్ స్టడీస్, మెటీరియల్స్ ఇంజినీరింగ్, కంప్యుటేషనల్ అండ్ డేటా సైన్సెస్, సివిల్ ఇంజినీరింగ్, ఎర్త్ సైన్సెస్ తదితరాలు

- పీహెచ్‌డీ ఇన్ ఇంటర్ డిసిప్లినరీ ఏరియాస్ - బయో ఇంజినీరింగ్, వాటర్ రీసెర్చ్, మ్యాథమెటికల్ సైన్సెస్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్, క్లైమెట్ చేంజ్, బ్రెయిన్, కంప్యుటేషన్ అండ్ డేటా సైన్స్
- వీటితోపాటు మరికొన్ని పీజీ, పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్ ఉన్నాయి. వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

**అర్హతలు:** బీఈ/బీటెక్ లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణతతోపాటు వ్యాలిడ్ గేట్ స్కోర్/నెట్ జేఆర్ఎఫ్, జామ్ స్కోర్ తదితర జాతీయ స్థాయి పరీక్షల్లో వచ్చిన స్కోర్ ఆధారంగా

**ముఖ్యమైన తేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో

**చివరితేదీ:** మార్చి 22

**వెబ్‌సైట్:** https://iisc.ac.in/admissions

5వ పేజీ తరువాయి

### వీరభద్రాలయం (ఆంధ్రప్రదేశ్-లేపాక్షి)

- సీతాపహరణ సమయంలో జటాయువు రెక్కలు కత్తిరించగా, అది పడిపోయిన ప్రదేశంగా ఈ లేపాక్షిని చెబుతారు. ఇక్కడ ఉన్న ప్రఖ్యాత వీరభద్రాలయంలో వీరభద్రుడు ప్రధాన దైవం. ఇది శైవాలయం. ఈ ఆలయాన్ని 1530లో విజయనగర సామ్రాజ్య గవర్నర్లు అయిన విరూపన్న నాయక్, వీరన్న నాయక్ అనే సోదరులు కలిసి నిర్మించారు.
- ఈ ఆలయం విజయనగర శైలిలో నిర్మితమైంది. చాళుక్య, హోయసల, రాష్ట్రకూట, పాండ్య, చోళ శైలుల సమ్మిళితమే విజయనగర శైలి. ప్రధాన ఆలయం చుట్టూ విశాలమైన మండపాల నిర్మాణం, ప్రవేశ ద్వారాలుగా అతిపెద్ద గాలిగోపురాలు (రాయగోపురం), ఎంతో నైపుణ్యంతో సుందరంగా చెక్కిన ఆలయ స్తంభాలు ఈ శైలి ప్రత్యేకతలు. చుట్టూ భారీ ప్రహరీలు ఉంటాయి. అయితే గర్భాలయం చిన్న అంతరాలయంతో చిన్నపాటి దేవాలయాలు దర్శనమివ్వగా, మధ్యస్థ దేవాలయాల్లో గర్భాలయం, అంతరాళం, మండపం, స్తంభాలతో కూడిన రంగ మండపం ఉంటాయి. భారీ ఆలయ నిర్మాణాల్లో వీటితో పాటు అతిపెద్ద రాయగోపురాలు ఉంటాయి.

### గురువాయూర్ ఆలయం (త్రిసూర్-కేరళ)

- గురువాయూర్‌లోని కృష్ణాలయాన్ని 5000 సంవత్సరాల క్రితం దేవశిల్పి విశ్వకర్మ నిర్మించారని ప్రతీతి. దీని పురాతన నిర్మాణ, కాలానికి సంబంధించిన ఆధారాలు దొరకలేదు. 1638లో దీన్ని పునర్నిర్మించగా డచ్‌వారు ఆలయాన్ని దోచుకుని తగులబెట్టగా, 1747లో తిరిగి పునర్నిర్మించారు. ఇది కేరళ నిర్మాణ శైలిలో ఉంది. కేరళ నిర్మాణ శైలిలో వృత్తాకార భౌగోళిక ప్రాంతంలో ఆలయం ఉంది. ఆలయం పై భాగంలో కోణాకార పై కప్పు బహుళ అంతస్తులుగా నిర్మితమైంది. ఆలయ నిర్మాణానికి ఎక్కువగా కలపను వినియోగిస్తారు. పై కప్పులు ఏటవాలుగా ఆ ప్రాంత వర్ష తీవ్రతలను తట్టుకునే విధంగా నిర్మించారు.

### శ్రీరంగనాథ స్వామి ఆలయం (శ్రీరంగం, తమిళ నాడు)

- తమిళనాడులోని తిరుచురాపల్లిలో ఉన్న ఈ ఆలయంలో ప్రధాన దైవం విష్ణువు. శ్రీమహావిష్ణువు 108 దివ్యదేశాల్లో ఇది మొదటి ఆలయం. ఇది 156 ఎకరాల్లో, 4116 మీటర్ల చుట్టుకొలత, 237 అడుగుల ఎత్తయిన గోపురం కలిగి ఉంది.
- ఇది ప్రపంచంలోనే అతిపెద్ద హిందూ దేవాలయంగా ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయానికి 7 ప్రాకారాలు ఉన్నాయి. ఈ ఏడు ప్రాకారాల మధ్య శ్రీరంగం నగరం నిర్మితమై ఉండటం విశేషం. ఈ ఆలయం క్రీ.శ. 1వ శతాబ్దంలో ద్రవిడ శైలిలో నిర్మితమైంది. సంగమ సాహిత్యం (క్రీ..పూ. 3- క్రీ.శ. 45)లో ఈ ఆలయం ప్రస్తావన ఉంది.
- అనేక శతాబ్దాల తరబడి ఈ గుడిలో అనేక రాజవంశాలు వివిధ నిర్మాణాలు చేపట్టడం వల్ల అనేక వంశాల నిర్మాణ శైలులు ఇక్కడ కనిపిస్తాయి. ముఖ్యంగా క్రీ.శ. 1వ శతాబ్దానికి చెందిన తొలి చోళులు, మలి చోళులు (13వ శతాబ్దం), కొంగునాడు పాలకులు (6-10 శతాబ్దాలు), పాండ్యులు (13-14 శతాబ్దాలు), హోయసల (10-14 శతాబ్దాలు), విజయనగర రాజులు (16వ శతాబ్దం) ఈ ఆలయంలో వివిధ నిర్మాణాలు చేపట్టి తమ శైలి ప్రకటించారు.
- ఈ ఆలయంలో 21 అతిపెద్ద గోపురాలు ఉన్నాయి. వీటిలో 72 మీటర్ల రాజగోపురం ప్రపంచంలోనే రెండో ఎత్తయిన గుడి గోపురం.
- ఈ ఆలయం ద్రవిడ శైలిలో నిర్మితమైంది. ఆలయం చుట్టూ ప్రాకారం ఉండటం, ముందు ప్రాకారం మధ్య భాగంలో ప్రవేశ ద్వారం (గోపురం) ఉండటం, ప్రధాన ఆలయ విమాన గోపురం మెట్లు గల పిరమిడ్ ఆకారంలో (స్టెప్ప్‌డ్ పిరమిడ్) ఉండటం వంటి ద్రవిడ శైలి లక్షణాలు గమనించవచ్చు.
- ప్రధాన ఆలయం పై భాగంలో ఉన్న కిరీట భాగాన్నే శిఖరం అంటారు. ఈ ఆలయ శిఖరం పై భాగంలో ఘటాకార నిర్మాణాలుంటాయి. గర్భాలయ ప్రవేశ ద్వారానికి ఇరువైపులా ఉగ్ర ద్వార పాలక శిల్పాలు ఉంటాయి. ఆలయ పరిసరాల్లోనే కోనేరు ఉండటం వంటి ద్రవిడ లక్షణాలు ఇక్కడ చూడవచ్చు.
- ద్రవిడ శైలిలో సాధారణంగా వైష్ణవాలయాల్లో గాలిగోపురం కంటే ప్రధాన ఆలయంపై గల గోపురం/ శిఖరం చిన్నగా ఉంటుంది. శైవాలయాల్లో గాలిగోపురాల కంటే ప్రధాన ఆలయ విమానం చాలా ఎత్తుగా ఉంటుంది. శ్రీరంగంలోని ఆలయం వైష్ణవాలయం కాబట్టి భారీ గాలి గోపురాలను ఇక్కడ గమనించవచ్చు.
- ఈ విధంగా భారతదేశంలోని అనేక ప్రసిద్ధ ఆలయాలు విశేష వాస్తు శిల్పకళా నిలయాలుగా ఉండి దేశ విదేశాల నుంచి పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ప్రధాని మోదీ ఇటీవల కొన్ని ఆధ్యాత్మిక ప్రాంతాలను దర్శించడం, కొన్ని ప్రాంతాల్లో ఆధ్మాత్మిక అభివృద్ధి కారిడార్లను ప్రారంభించడం ద్వారా ఈ ప్రాంతాలపై పర్యాటకుల దృష్టి మళ్లింది. ఆలయ ప్రాంతాల విశేషాలు మరోసారి చర్చనీయాంశాలయ్యాయి.
- పర్యాటక మంత్రిత్వ శాఖ నివేదిక ప్రకారం 2022లో 1439 మిలియన్ల ఆధ్యాత్మిక పర్యాటకుల వల్ల ఆయా ప్రాంతాల్లో రూ.1.34 లక్షల కోట్ల ఆదాయం సమకూరింది. వివిధ రంగాల్లో దీనివల్ల 25,000 ఉద్యోగాలు ఆ ప్రాంతాల్లో కల్పించారు. 2030 నాటికి ఆధ్యాత్మిక పర్యాటకం భారతదేశంలో 16 శాతం చొప్పున వార్షిక సగటు వృద్ధిరేటు కలిగి ఉంటుందని అంచనా. 2028 నాటికి 59 బిలియన్ల రెవెన్యూ, 140 మిలియన్ల తాత్కాలిక, శాశ్వత ఉపాధి అవకాశాలు సృష్టించనుందని అంచనా.
- ఉత్తరప్రదేశ్, తమిళనాడు, ఉత్తరాఖండ్, బీహార్, పంజాబ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఈ వృద్ధి వల్ల ఎక్కువగా లాభపడనున్నాయి. ముఖ్యంగా ఈ ఆధ్యాత్మిక పర్యాటకం పెరగడం అంటే చిరువ్యాపారులు, ఆతిథ్య రంగంలో విశేష ఉపాధి అవకాశాలు సృష్టించడమే.
- ఈ విధంగా ప్రజల దైవభక్తి గాని, ప్రభుత్వ ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధి కార్యక్రమాలు కాని దేశంలో వివిధ ప్రాంతాల అభివృద్ధికి, ఉపాధి కల్పనకూ విశేషంగా సహకరిస్తున్నాయి.